ఓం శ్రీమహాగణాధిపతయేనమ: ఓం శ్రీసద్గురుపరబ్రహ్మణేనమ: ఓం శ్రీపరాశక్త్యైనమ:

శ్రీసర్వాధిష్ఠానచైతన్య, విశ్వమతప్రవక్త, సమర్ధసద్గురు
శ్రీ శ్రీ శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద బాబూజీ మహరాజ్ వారి పరమానుగ్రహముతో
శ్రీ కాళీవనా శ్రమ పీఠాధిపతులు పూజ్య యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారి దివ్య ఆశీస్సులతోను



ఓం యస్య జ్ఞానమిదం విశ్వం సద్రృశ్యం భిన్నభేదతః।
సదైక రూపరూపాయ తస్మై శ్రీగురవే నమః॥



# ఆహ్వానము

# శ్రీ కాళీవనాశ్రమ భీమవరం శాఖ ప్రారంభోత్సవం

## శ్రీ సద్గురు లక్ష్మీనారాయణ నక్షత్రేష్టి విశ్వశాంతి మహా యాగము

## అఖండ హరినామ సంకీర్తన సప్తాహము, త్రయాహ్నిక సాధు ధర్మ సమ్మేళనము

**ది. 12.03.2025 బుధవారం**
**శ్రీ ఆశ్రమ ప్రవేశం**
**ది. 17.03.2025 సోమవారం**
**మూర్తి ప్రతిష్ఠ**



శ్రీ సద్గురు బృందావనము

జిజ్ఞాసువులైన ఆత్మబంధువులారా,

శ్రీ సర్వాధిష్ఠానచైతన్య , విశ్వమతప్రవక్త, సమర్ధసద్గురు శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద బాబూజీ మహరాజ్ వారు భీమవరం పట్టణంలోను, యనమదుర్రు , దిరుసుమర్రు , కోరుకొల్లు మొదలగు పరిసర గ్రామములలోను తరచుగా సంచరిస్తుండేవారు. శ్రీగురుదేవులను ఆశ్రయించిన భక్తులు అనేకమంది భీమవరం పరిసర ప్రాంతాలలో ఉన్నందున భీమవరంలో శ్రీకాళీవనాశ్రమ శాఖను ప్రారంభించవలసినదిగా శ్రీగురుదేవులు సూచించినారు. దాతలు ముందుకు వచ్చి అవసరమైన స్థలము సమర్పించు కున్నారు. శ్రీగురుదేవుల అనుగ్రహముతో ది. 10.05.2023న శంఖుస్థాపన చేసుకుని నిర్మాణము జరుపుకొను చున్నాము. శ్రీగురుమందిరము దాదాపుగా పూర్తి అయినది. ప్రసాదాలయము , విశ్రాంతి మందిరము, గురుమందిర ప్రాంగణము , విద్యుత్తు , మరుగుదొడ్లు, ప్రహరీగోడ మొదలగు పనులు ఇంకనూ జరుగవలసి ఉన్నవి. దాతలు పెద్ద మనస్సుచేసుకుని తమ సహాయ సహకారములు అందించవలసినదిగా ప్రార్ధన.

"శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ , లక్ష్మీగణపతి, కాళికాపరమేశ్వరీ రామలింగేశ్వర, ప్రణవస్థిత రాధాకృష్ణ పరివార దేవతల క్షీర శిలా మూర్తుల సహిత శ్రీ సద్గురు అభయ క్షీరశిలామూర్తి పాంచాహ్నిక ప్రతిష్ఠా మహోత్సవము " జరుపుకొనుటకు దైవజ్ఞులు సుముహూర్తము నిశ్చయించినారు. స్వస్థిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధినామ సంవత్సర ఫాల్గుణ శుద్ధత్రయోదశి (తత్కాలచతుర్దశి) అనగా ది. 12.03.2025 బుధవారము ఉదయము 10.42 గం.లకు మఖ నక్షత్రయుక్త వృషభలగ్నమందు భీమవరం శ్రీకాళీవనాశ్రమ శాఖ శ్రీసద్గురు బృందావనము మరియు భక్తుల వసతిగృహము ప్రవేశము, స్వస్థిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధినామ సంవత్సర ఫాల్గుణ బహుళ తదియ అనగా ది. 17.03.2025 సోమవారము ఉదయము 10.22 గం.లకు చిత్రానక్షత్రయుక్త వృషభలగ్నమందు మూర్తులప్రతిష్ఠ, "శ్రీ సద్గురు లక్ష్మీనారాయణ నక్షత్రేష్ఠి విశ్వశాంతి మహాయాగము"పాంచాహ్నిక దీక్షతో జరుపనిశ్చయించినారు. జిజ్ఞాసువులందరూ తమ బంధు, మిత్ర సపరివార సమేతముగా విచ్చేసి, భక్తులకు తమ సేవలు అందించి, అన్ని కార్యక్రమములలోపాల్గొని , శ్రీసద్గురుదేవుల కృపకు పాత్రులు కావలసినదిగా కోరుతూ సాదరముగా ఆహ్వానిస్తున్నాము.

## శ్రీ సద్గురు లక్ష్మీనారాయణ నక్షత్రేష్ఠి విశ్వశాంతి మహా యాగము

సర్వమానవాళి శుభము కొరకు భక్తులు తహతహ లాడుతున్నందున నక్షత్ర శాంతి, గ్రహ శాంతి, పర్యావరణ పరిరక్షణ, దేశ వాతావరణ పరిరక్షణ మరియు విశ్వమందలి సకలజీవకోటి శాంతి సౌఖ్యములతో వర్ధిల్లాలని ఈ యాగము వేదపండితులు బ్రహ్మశ్రీ కొండూరి రామసుబ్రహ్మణ్య శర్మ (రామచంద్రాపురం) గారి ఆధ్వర్యంలో 16మంది ఋత్విక్‌లచే నిర్వహించబడుచున్నది. ప్రతి నిత్యము 27 నక్షత్రములకు, నవగ్రహములకు జపము, హోమముతోబాటు శాంతి హోమము ప్రధానముగా నిర్వహించబడును. ఈ యాగములో పాల్గొన్నవారికి పంచయజ్ఞ ఫలం ప్రాప్తించును.

## కార్యక్రమ వివరములు

### జ్యోతి

ది.10.03.2025 సోమవారము ఉదయం 6.39 గం.లకు శ్రీ కాళీవనాశ్రమ ప్రధాన కేంద్రము (నంబూరు) నుండి బయలుదేరి అఖండ జ్యోతిని భీమవరం శాఖకు తీసుకుని వస్తారు. మార్గములో విజయవాడ, గుండుగొలను , నారాయణపురము , నిడమర్రు, పెదనిండ్రకొలను, గణపవరం భక్తులు జ్యోతిని దర్శించుకుని, సంకీర్తనచేసి , హారతి యిస్తారు.

### శోభాయాత్ర

ది.11.03.2025 మంగళవారము సాయంకాలం 03.00గం.లకు భీమవరం పట్టణములోని ప్రధాన మార్గములలో శోభాయాత్ర నిర్వహించబడును.

## నిత్య కార్యక్రమాలు

1. ది. 12.03.2025 బుధవారము నుండి 19.03.2025 బుధవారము వరకు శ్రీ వీరభద్రశివాజీ గారి ఆధ్వర్యములో శ్రీ అవధూతేంద్ర భక్త మండలి, కామేపల్లి వారిచే అఖండ హరినామసంకీర్తన సప్తాహము జరుగును.
2. ది.13.03.2025 గురువారము నుండి 17.03.2025 సోమవారము వరకు ప్రతినిత్యము ఉ. 04.00 గం.లకు మేలుకొలుపు, సుప్రభాతము 05.00 గం.లకు ప్రార్థన, 06.00 గం.లకు వేదపండితులచే వేద స్వస్తి ఉ.07.00 గం.ల నుండి వేద పండితులచే పారాయణలు, హోమములు.
3. ది.13.03.2025 గురువారము నుండి 16.03.2025 ఆదివారము వరకు ప్రతిరోజు ఉ.08.00 గం.ల నుండి 11.00 గం.ల వరకు శ్రీ శ్రీనివాస రామానుజదాసు గారి ప్రవచనం, సత్సంగం, పూజ్య శ్రీ మాతాజీ మరియు సాధు మహాత్ముల అనుగ్రహ భాషణం.
4. ది.13.03.2025 గురువారము నుండి 16.03.2025 ఆదివారము వరకు ఉ.11.00 గం.లకు సామూహిక పూజలు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగము.

5. ది.13.03.2025 గురువారము నుండి 17.03.2025 సోమవారము వరకు ప్రతిరోజు మ. 12.00 గం.ల నుండి 02.00 గం.ల వరకు భక్త సమారాధన.
6. ది. 13.03.2025 గురువారము నుండి 16.03.2025 ఆదివారము వరకు ప్రతిరోజు సా.03.00 గం.ల నుండి 5.30 గం.ల వరకు హెూమము తదుపరి అధివాసములు.
7. ది.13.03.2025 గురువారము నుండి 16.03.2025 ఆదివారము వరకు ప్రతిరోజు సా.04.30 గం.ల నుండి 07.30 గం.ల వరకు సత్సంగం మరియు సాధుమహాత్ముల అనుగ్రహ భాషణం
8. ది.13.03.2025 గురువారము నుండి 16.03.2025 ఆదివారము వరకు ప్రతిరోజు రాత్రి 07.30 గం.లకు హారతి, దర్బారు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగము.
9. ది.13.03.2025 గురువారము నుండి 17.03.2025 సోమవారము వరకు ప్రతినిత్యము మండప పూజలు, వేదపారాయణ, సూర్యనమస్కారములు, చండీ పారాయణ , లక్ష్మీగణపతి జపం, లింగార్చన , నక్షత్రజపం, నవగ్రహజపం, సుందరకాండ పారాయణ , భగవద్గీతా పారాయణ, గురుగీతా పారాయణ, శ్రీ సద్గురు సంపుటీకరణ మంత్ర జపం, యంత్రజపం, ప్రతిష్ఠా మూర్తుల లఘుపూజ జరుగును.

# ప్రత్యేక కార్యక్రమములు

1. ది.12.03.2025 బుధవారం :- ఉదయం 10.00 గం.లకు గోపూజ. ఉ.10.42 గం.లకు ఆశ్రమ ప్రవేశము (బృందావనం మరియు వసతిగృహము). అనంతరం గణపతిపూజ పుణ్యాహవాచనము. శ్రీ యాగ సంకల్పము, ఋత్విగ్వరుణ , పంచగవ్యప్రాశన, దీక్షా వస్త్రములు, యాగశాలాప్రవేశము, మండపారాధన, అంకురారోపణ, ధ్వజారోహణ, బలిహరణ. అగ్నిప్రతిష్ఠాపన, విశ్వశాంతి హెూమం, గురుమంత్రహెూమం, ప్రతిష్ఠా హెూమములు. మూర్తులకు రక్షాబంధన ధారణ, అఖండ దీపారాధన, అఖండ హరినామ సంకీర్తన ప్రారంభం. మధ్యాహ్నం 02.00 గం.లకు శ్రీ సద్గురు పాదపూజ. అనంతరం తీర్థప్రసాద వినియోగము, భక్త సమారాధన.
2. ది.14.03.2025 శుక్రవారం రాత్రి 8.00 గం.లకు శ్రీ బాబూజీ భక్తులు, శ్రీమతి నారాయణి మరియు శ్రీమతి సావిత్రి గార్లచే శాస్త్రీయ సంగీత కచేరి.
3. ది.15.03.2025 శనివారం రాత్రి 8.00గ.లకు శ్రీమతి జయంతి సావిత్రి భాగవతి (తిరుపతి) గారిచే "శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణం" హరికథాగానం.
4. ది.16.03.2025 ఆదివారం రాత్రి 08.00 గం.లకు ఆశ్రమ బాలబాలికలచే నృత్యప్రదర్శన.
5. ది.17.03.2025 సోమవారం ఉ.8.00 గం.ల నుండి 9.00 గం.ల వరకు శ్రీ శ్రీనివాస రామానుజదాసు గారి ప్రవచనం. ఉ.9.00 గం.లకు శ్రీ బృందావనములో గణపతి పూజ, పుణ్యాహవాచనము, గర్తెనవరత్నన్యాసం, యంత్ర స్థాపన. ఉ.10.22 గం.లకు శ్రీ సద్గురు మూర్తి మరియు పరివార దేవతా మూర్తుల ప్రతిష్ఠ.శిఖర ప్రతిష్ఠ, పూర్ణాభిషేకం, కళాన్యాసం, నేత్రోన్మీలనం, కుంభదర్శనం, కూష్మాండబలి, గోదర్శనం ప్రథమ దర్శనం, యాగ పూర్ణాహుతి, సంప్రోక్షణ. శ్రీ సద్గురు సహస్రనామార్చన. అనంతరం భక్త సమారాధన. సా. 6.00 గం.లకు శ్రీ సీతారామ కళ్యాణం మరియు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, ఆశీర్వచనం, నవ హారతులు, మహా మంగళ హారతి.

# విశేష కార్యక్రమములు

1. ది.13.03.2025 గురువారము ఉ.11.00 గం.లకు సామూహిక "శ్రీ విఘ్నేశ్వర, దత్తాత్రేయ సద్గురు పాదపూజ". మ.4.00గం.లకు గణపతి యాగం, ప్రతిష్ఠా మూర్తుల జలాధివాసం.
2. ది.14.03.2025 శుక్రవారము శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి జయంతి సందర్భముగా ఉ.11.00 గం.లకు సామూహిక "కుంకుమ పూజలు". మ.4.00గం.లకు లక్ష్మీయాగం. లక్ష్మీకమల హెూమం. ప్రతిష్ఠా మూర్తుల క్షీరాధివాసం.
3. ది.15.03.2025శనివారము ఉ.11.00 గం.లకు సామూహిక"శ్రీ రమాసత్యనారాయణ స్వామి వారి వ్రతములు". మ. 4.00 గం.లకు శ్రీ లక్ష్మీనారాయణయాగం, నవగ్రహ హెూమం. ప్రతిష్ఠా మూర్తుల పుష్పాధివాసం.
4. ది. 16.03.2025 ఆదివారము ఉ. 11.00 గం.లకు సామూహిక" శ్రీ కాళికాపరమేశ్వరీ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకములు". మ.4.00గం.లకు రుద్ర హెూమం, నక్షత్రహెూమం. ప్రతిష్ఠా మూర్తుల ధాన్యాధివాసం మరియు శయ్యాధివాసం.

# ముఖ్య గమనిక

1. సామూహిక పూజలు , హెూమము లో పాల్గొనదలచిన వారు తమ గోత్రనామములు ముందుగా నమోదు చేసుకొనవలెను.

2. నక్షత్ర జపం , నవగ్రహ జపం , నక్షత్ర నవగ్రహ హెూమం చేసుకొనదలచిన వారు కార్యాలయములో సంప్రదించవలెను.

3. ది.14.03.2025 గురువారము. ఉ.06.37 గం.లకు మీన లగ్నమందు మరియు ఉ.7.00 గం.లకు కన్యాలగ్న మందు 16.03.2025 ఆదివారము రాత్రి 9.50 గం.లకు తుల లగ్నమందు వివాహ ముహూర్తములు కలవు. ఆసక్తి కలవారు ఆశ్రమ ప్రాంగణములో వివాహము జరిపించు కొనవచ్చును.

ది.17.03.2025 సోమవారము :- ఉ.10.22 గం.లకు వృషభ లగ్నమందు ఉపనయన ముహూర్తము కలదు . ఆసక్తి కలవారు ఆశ్రమ ప్రాంగణములో వేద పండితులచే ఉపనయన సంస్కారము జరిపించు కొనవచ్చును.

ది.18.03.2025 మంగళవారము:- నుండి ప్రతినిత్యము ఉ.4.00 గం.లకుమేలుకొలుపు, సుప్రభాతము 5.00 గం.లకు, ప్రార్థన సాయంత్రం 6.00.గం.లకు ప్రార్థన. ముఖ్యమైన పండుగ రోజులలో శ్రీ సద్గురు పాదపూజ, ప్రసాద వితరణ.

## కార్యక్రమమునకు విచ్చేయుచున్న సాధు మహాత్ములు

1 ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీవాసుదేవానందగిరి స్వాములవారు, పెదపులిపాక.
2. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ విద్యావారధి సంపూర్ణానందగిరి స్వాములవారు,శ్రీశుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి శ్రీకాళహస్తి.
3. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ స్వస్వరూపానందగిరి స్వాములవారు, శ్రీనివాసమంగాపురం.
4. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ ఆచార్య శ్రీహరితీర్థ స్వాములవారు. ఇనమడుగు.
5. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ వినిశ్చలానంద స్వాములవారు, రాజమహేంద్రవరం.
6. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ స్కంధదేవానందగిరి స్వాములవారు, తుళ్ళూరు.
7. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ నిత్యానంద భారతీ స్వాములవారు, మహానంది.
8. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ విష్ణుసేవానందగిరి స్వాములవారు, కరీంనగర్.
9. ప॥ప॥ప॥ పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ మాతా శివానంద సరస్వతీ స్వామినివారు, తాడేపల్లి.



ఇట్లు
కార్య నిర్వాహక వర్గము

## శ్రీ కాళీవనాశ్రమము (శ్రీకాళీ గార్డెన్స్)


శ్రీ శ్రీ శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాదబాబు ట్రస్టు

2-13-7A (R.S.No124/2), జంటకాలువల వద్ద , ఉండిరోడ్డు , భీమవరం-534202.

☎ 9397979911 , 93938 34345 , 96181 99556 , 70137 00549.

ప్రధాన కేంద్రము : శ్రీ కాళీగార్డెన్స్, నంబూరు, రైల్వేస్టేషన్ ఎదురుగా, నంబూరు పోస్టు - 522 508

పెదకాకాని మండలము, గుంటూరు జిల్లా, 9493786602 - 603, 8333067877.

Website : www. mathaji-babuji.org., e-mail : shkvpbtrust @ gmail.com